సూళ్లూరుపేటలో ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో అలవల రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి వారి సహకారంతో మెగా ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి (స్వామిరెడ్డి) విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని మాజీ రొటేరియన్ కపిరెడ్డి రాజా రెడ్డి(ఆంధ్ర అప్టికల్స్) జ్ఞాపకార్థం వారి కుమారుడు కపిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. శిబిరం నందు 104 మందిని పరీక్షించి 14 మందిని ఆపరేషన్ కు ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యుని పనులు డాక్టర్ సాయిబాబా ఆంధ్ర ఆప్టికల్స్ అధినేత కాపిరెడ్డి దయాకర్ రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆరని విజయభాస్కర్ రెడ్డి ,కార్యదర్శి దువ్వూరు సుబ్రహ్మణ్యం రెడ్డి, అది నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

డివి సత్రంలో జోరుగా వర్షం- ఆనందంతో అన్నదాతలు వ్యవసాయ పనుల్లో రైతన్నలు

విశాలాంధ్ర - దొరవారి సత్రం : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గా మారి 2 రోజుల నుండి జోరుగా వర్షం కురుస్తుంది. దొరవారి సత్రం మండల పరిధిలోని గ్రామాల్లో మెట్ట ప్రాంత రైతులు అధికంగా వరి పంట వేశారు .ఒకసారిగా వర్షం కురుస్తుండడంతో అన్నదాతలు వరి పంటకు రసాయనక ఎరువులను వేస్తున్నారు .మరోవైపు పొలాలకు నీరు పెట్టి వరి నాట్లు వేయటకు సిద్ధంగా ఉన్న రైతులకు వర్షం ఒక్కసారిగా కురవడంతో పొలాల్లో ఈ వర్షపు నీరుతోనే వరి నాట్లు కూడా వేస్తున్నారు.మండల పరిధిలోని అక్కరపాక, సూరపు అగ్రహారం గోల్లపాలెం కల్లూరు, శ్రీధనమల్లి తొగరామూడి మినమలమూడి గ్రామాల్లో ఉన్న చెరువులు కూడా వర్షపు నీరు చేరడంతో నిండుతున్నాయి.కనుమరుగుతున్న వ్యవసాయ అధికారులు రైతులు నూతన విధానం ద్వారా అధిక దిగుబడులను రాబట్టడానికి ప్రభుత్వం పలు చర్యలను తీసుకుంటున్న స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత కొద్ది రోజుల క్రితం మండల పరిధిలోని వేణుంబాక గ్రామంలో కొత్త వంగడాలు అయన వరి విత్తనాలను వేసి తీవ్రంగా నష్టపోయారు .అయితే వ్యవసాయ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో చాలా గ్రామాల్లో రైతులు తెలియక నాన్న ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

వర్షంతో విద్యుత్ కు అంతరాయం

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు చెట్లు విరిగి విద్యుత్ తీగలు పై పడిపోయాయి అక్కడక్కడ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో ఆదివారం విద్యుత్ కు కాంతరాయం కలిగింది. మండలంలోని ఆలత్తూరు, ఆర్ అనంతపురం, పెద్ద పాలివేడు, వేణుగోపాలపురం, గాజుల పెళ్లూరు, గ్రామాలలో చెట్లు విరిగిపడిపోయాయి, చిన్న పాలేవేడు గ్రామంలో రెండు స్తంభాలు నేలకొరిగాయి, ట్రాన్స్ఫార్మర్ కింద పడిపోయింది. నీర్పా కోట గ్రామంలో చెక్ పోస్ట్ కూడలికి సమీపాన విద్యుత్ తీగలపై చెట్లు విరిగి పడిపోయాయి, సంబంధిత విద్యుత్ శాఖ ఏ ఈ, పుణ్యకోటి స్పందించి తన సిబ్బందితో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తక్షణ చర్యలు చేపట్టారు, మండల ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు.

గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎంఆర్ పల్లి గ్రంథాలయ అధికారి ఎం.ధనంజయులు కోరారు. ఆదివారం తిరుపతి రూరల్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ జరుగనున్న 55వ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఎంపిడిఓ డా.జి. వెంకటనారాయణ, ఈఓపిఆర్డీ నీలకంతేశ్వర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ధనంజయులు మాట్లాడుతూ అక్షరసమాజం పుట్టిన నాటి నుంచి గ్రంథాలయాలు జీవన వికాసానికి, సామాజిక పురోగతికి అవిరళ కృషి చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేసే క్రమంలో ప్రభుత్వం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తోందన్నారు.

తిరుపతిలో అదృశ్యమై విద్యార్థులు ఆగ్రాలో ప్రత్యక్షం

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : తిరుపతిలో ఈ నెల 9న అదృశ్యమైన ఐదుగురు విద్యార్థులు ఆగ్రాలో ప్రత్యక్షమయ్యారు. వెస్ట్ పోలీసుల కథ మేరకు తిరుపతి నెహ్రూ నగర్ కు చెందిన మోహిత, మోనీస్వరి, గుణ శ్రీ, బాలాజీ, అబ్దుల్ రహమాన్, అదీప్, అన్నమయ్య స్కూల్లో చదువుకుంటూ ఈనెల 9వ తేదీ ఉదయం ట్యూషన్ కనీ వెళ్లి అదృశ్యమైన విషయం విధితమే. వీరిపై తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి వెస్ట్ పోలీసులు కేసు దర్యాప్తు చేశారు.తిరుపతి నగరంలోని సీ.సీ టీవీ ఫుటేజ్ ను పరిశీలించి ఇతర ప్రాంతాల్లోని పోలీసులకు సైతం విద్యార్థులు ఫోటోలను పంపి ఆచూకీ తెలపాలని సూచించారు. పోలీసుల శ్రమ ఫలించింది. తిరుపతిలో తప్పిపోయిన విద్యార్థులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో ఉన్నట్లు పోలీసులకు ఆదివారం సమాచార అందింది. దీంతో వెస్ట్ ఎస్ఐ మరి కొంతమంది కానిస్టేబుళ్లు హుటా హుటిన విమానం ద్వారా ఆగ్రాకు పైనమయ్యారు. పోలీసుల వారిని తీసుకొని సోమవారం తిరుపతికి రానట్లు సమాచారం. విద్యార్థులు ఇంటిలో నుంచి అలిగి వెళ్ళారా, ఆగ్రాలోని తాజమహల్ చూడాలని కోరిక మీద వెళ్లారా, వీరికి ఎవరైనా సహకరించారా, తదితర వివరాలు ఆగ్రాకి వెళ్ళిన పోలీసులు తిరిగి వచ్చాక తెలియాల్సి ఉంది.

నేటినుండి 17 వరకు రెవెన్యూ మంత్రి తిరుమల పర్యటన

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మాత్యులు ధర్మాన ప్రసాదరావు ఈ నెల 14 నుండి 17 వరకు తిరుపతి తిరుమల లో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రెవెన్యూ శాఖా మంత్రి ఈ నెల 14వ తేదీ గన్నవరం విమానాశ్రయం నుండి రాత్రి 7.15 గంటలకు బయలుదేరి 8:30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి రోడ్డు మార్గాన బయల్దేరి రాత్రి 10 గంటలకు తిరుమల చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు. ఉదయం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకొని సాయంత్రం 3:30 గంటలకు తిరుమల నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 4.30 కు తిరుపతి చేరుకుని హొటల్ గ్రాండ్ రిడ్జ్ నందు రాత్రి బస చేస్తారు. 16వ తేదీ ఉదయం 10:30 కు స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని పి ఎల్ ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన రాయలసీమ జిల్లాల రెవెన్యూ కాన్ఫరెన్స్ నందు సాయంత్రం 5.15 వరకు పాల్గొని గ్రాండ్ రిడ్జ్ నందు రాత్రి బస చేసి మరుసటి రోజు 17వ తేదీ ఉదయం 7:45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి బయలుదేరి విశాఖపట్నం నకు తిరుగు ప్రయాణం కానున్నారని ఆ ప్రకటనలో తెలిపారు.

గడప గడపకు కార్యక్రమంలో మంత్రి రోజా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మండలం పరిధిలో పరమేశ్వర మంగళం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి ఆర్కే రోజా ఆదివారం కార్యక్రమం చేపట్టారు అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. పుత్తూరు మండలంలోని పరమేశ్వర మంగళం సచివాలయం పరిదిలోని జయరాణి పురం, కూర్మాను కండ్రిగ, ఎన్టీఆర్ కాలనీ, మోటుకింద సత్రం, కైలాసపురం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా వైయస్సార్సీపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చెస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు



లే అవుట్లను పరిశీలించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర -చంద్రగిరి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆదివారం చంద్రగిరి మండలం తొండవాడలో గల జగనన్న టిడ్కో ఇళ్లు, జగనన్న ఇండ్లు పథకంలో లే ఓట్లను జనసేన పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ , తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న కాలనీలో నీటి సమస్యలు, కరెంటు సమస్యలు, రోడ్ల సమస్యలతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని వారు ప్రశ్నించారు. జనసేన నాయకుల పరిశీలనతో ప్రభుత్వం కళ్లు తెరిచి జగనన్న లేఔట్లు కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి ఇక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలను వారికి సమకూర్చాలని జనసేన పార్టీ తరపున ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, బాబ్జి, అకేపాటి సుభాషిణి, వనజ, ఆనంద్, మునస్వామి, పార్థు, ఈశ్వర రాయల్, హేమంత్, మనోజ్, విజయ రెడ్డి, నవ్యా రెడ్డి, సాయి, మణి తదితరులు పాల్గొన్నారు.

కల్తీ స్వీట్లు తిని ఆసుపత్రిపాలవుతున్న ప్రజలు - పట్టించుకోని ప్రజారోగ్యశాఖ

యథేచ్ఛగా స్వీట్లలో కల్తీ - గడువు తేదీ ముద్రించరు.. రేట్లు ఉండవు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో కల్తీ స్వీట్ల వ్యాపారం యథేఛగా మూడు పూలు ఆరు కాయలుగా విరాజిల్లుతోందనీ ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టుమని పది మంది కూడా వాణిజ్య పన్నులశాఖ వద్ద జీఎస్టి రిజిస్ట్రేషన్లు పొందలేదనీ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కానీ పదుల సంఖ్యలో స్వీటు షాపులు ఏళ్లపాటు నడుస్తున్నాయి. చూడటానికి తోపుడుబండ్లు, బేకరీలు, చిన్న చిన్నదుకాణాలలో స్వీట్లు అమ్ముకుంటున్నారని అనుకోవచ్చు. స్వీట్లు విక్రయించి కోట్లు కూడగట్టిన వారు ఈ వ్యాపారంలో ఉన్నారు. రోడ్ల మీదే నాణ్యతలేని తీపి పదార్థాలు బహిరంగంగా విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడనీ ఫుడ్ ఇన్ స్పెక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తూ చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా నాణ్యతలేని కల్తీ స్వీట్లు తిని ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. రోడ్ల మీద, బేకరీలలో, తోపుడుబండ్ల మీద విక్రయిస్తున్న స్వీట్లు తినడానికి వేడివేడిగా రుచిగా ఉంటాయి. మూడు రోజులు కూడా నిల్వ ఉండటం లేదు. ఆ తర్వాత పాచికంపు కొడుతున్నాయి. స్వీట్లలో కలుపుతున్న పదార్థాలను 'వదలడు' సినిమాలో సిద్దార్థ హీరోలా తనిఖీ చేసి షాపులను సీజ్ చేసే అధికారులే కనిపించడం లేదు. హెల్త్ అధికారులు, ఫుడ్ ఇన్ స్పెక్టర్ నిద్రావస్థలో ఉండటంతో శ్రీకాళహస్తిలో కల్తీ స్వీట్ల వ్యాపారం నిర్వహిస్తున్న షాపులు నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు చేపట్టడం లేదు. బేకరీలు తయారు చేసే షాపులలో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంటోంది. స్వీట్లకు ఎక్కువగా మైదాను ఉపయోగిస్తారు. మైదా మెత్తగా రావడానికి కొందరు కాళ్లతో తొక్కుతుండగా, మరికొందరు మిషన్లను ఉపయోగిస్తున్నారు. చెత్తా చెదారంతో కాళ్లతో తొక్కి కలిపి అలాగే స్వీట్లు తయారు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండానే స్వీట్ల వ్యాపారం చేసుకుంటూ కొందరు కోట్లు గడించారు. ఈ వ్యాపారంలో స్థిరపడినవారు ఇళ్లు, పొలాలు కొని కోటీశ్వర్లు జాబితాలో ఉన్నారు. తనిఖీ అధికారులు వచ్చినప్పుడు స్వీట్లు బహుమానంగా ఇస్తూ మాముళ్ళు ఇస్తుండటంతో స్వీట్ల నాణ్యతను తనిఖీ చేయడంలో ప్రజారోగ్యశాఖ, హెల్త్ అధికారులు ఘోరంగా విఫలమవుతునరనీ నేను బాగుంటే చాలు ప్రజల ఆరోగ్యం ఎట్లా పోతే ఏమి అనే దోరణిలో అధికారులు తీరు ఉందినీ వినియోగదారులు వాపోతున్నారు. ప్రతి వ్యాపారాన్ని జీఎస్టీ పరిధిలోకి తేవాలని ప్రభుత్వాలు మొత్తుకుంటున్నా కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ఆ పని చేయకుండా మిన్నకుండి పోతున్నారనీ విమర్శలు వినిపిస్తున్నాయి. ఆడిటర్లు ఇచ్చే తాయిళాలతో సంత ృప్తి పడి స్వీటు షాపులను జీఎస్టీ పరిధిలోకి తేకుండా కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలను పట్టించుకోకపోవడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ప్రస్తుత సీజన్లో డెంగీ, మలేరియా, కరోనా వ్యాధులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. బహిరంగంగా విక్రయిస్తున్న స్వీట్లపై దోమలు, ఈగలు వాలుతున్నాయి. ఇవి తిని ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ సమయంలోనైనా సంబంధిత అధికారులు స్పందించి స్వీటు షాపులపై తనిఖీ చేసి నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని పట్టణ పుర ప్రజలతో పాటు స్వీటు ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.మరి సంబంధిత అధికారులు ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

పోరాడితే పోయేదేమీ లేదు...పోరాడి హక్కులు సాధించుకుదాం

- ఏఐటీయూసీ నేత రాధాక్రిష్ణ మూర్తి పిలుపు

విశాలాంధ్ర -తిరుపతి : పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్లు తప్పః అని కార్ల్ మార్క్స్ ఏనాడో మనకు చెప్పాడు. మన కార్మిక హక్కులను సాధించుకోవాలన్నా, మనకు జరగాల్సిన న్యాయాన్ని పొందాలన్నా పోరాటం తప్ప వేరే మార్గం లేదని రాధాక ృష్ణ మూర్తి అన్నారు.ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) నిర్మాణ వర్క్ షాప్ రెండవ రోజు ఏఐటీయూసీ కార్యాలయం నందు జరిగింది. వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి, రామారావుపాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లా లను ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. అందులో ప్రధానంగా తిరుపతి జిల్లా రాష్ట్రంలో వేగంగా అభివ ృద్ధి చెందే జిల్లా అని అన్నారు. పారిశ్రామిక ప్రాంతం తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీహరికోట రాకెట్ కేంద్రం, సత్యవేడు శ్రీ సిటీ పారిశ్రామిక రంగంలో కార్మికుల సంఖ్య పెద్ద ఎత్తున ఉందన్నారు. వీరందరి సమస్యలు తెలుసుకుని వారి సమస్యలపై నిత్యం పోరాటం చేయడం వల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘం బలపడుతోందని తెలియజేశారు. అసంఘటిత రంగంలో భవన నిర్మాణ కార్మికులు హమాలీ. ఆటో టాక్సీ వర్కర్స్ ఇలా ఎంతో మంది కార్మికులు బ్రతుకుతెరువు కోసం జీవనం సాగిస్తున్నారని అన్నారు. వీరందరిని సంఘటిత పరిచి సంఘాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. జిల్లాలో స్కీం వర్కర్ల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు రూపకల్పన చేయాలని కోరారు. ఎప్పటి కప్పుడు కార్మికుల సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయూసీ ఎర్రజెండాగా పోరాటాలకు రూపకల్పన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రాధాక ృష్ణ, కె.కుమార్ రెడ్డి, రామచంద్రయ్య, చిన్ని రాజు, శ్రీరాములు, యన్.డి రవి, చంద్రశేఖర్ రెడ్డి, సర్దార్ శివ, కే వై రాజా, ఎన్ శివ, నాగరాణి, గోవిందస్వామి, నరేంద్ర , మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 20 వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నైనారు మధుబాల



విశాలాంధ్ర - తిరుపతి: నేటి తరానికి గ్రంథాలయాల ప్రాముఖ్యత, సేవలను తెలియజేసే విధముగా ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లా లోని 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను బైరాగి పెట్టెడలోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయం తిరుపతి నందు మరియు జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో నిర్వహిస్తున్నామని చైర్ పర్సన్ నైనారు మధుబాల మరియు, కార్యదర్శి (యఫ్.ఎ.సి) చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ జె. శివ ప్రసాద్ తెలిపారు.ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లా లోని అన్ని గ్రంథాలయాలలో రోజువారిగా ఈ క్రింద విధముగా కార్యక్రమములు నిర్వహించబడునని పేర్కొన్నారు. 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు,15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమములో పాల్గొన్న వారిని స్మరించుకొనుట ,17న కవి సమ్మేళనము ,18న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించుట ,19న గ్రంథాలయా వారోత్సవాలలో భాగముగా మహిళా దినోత్సవము ,20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ప్రముఖులచే విద్యార్థులకు బహుమతులు ప్రదానము చేయుట గ్రంథాలయాల ప్రాధాన్యం సామాజిక స్పృహ, విద్య ప్రాధాన్యతను చాటి చెప్పేలా ఈ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్, నైనారు మధుబాల తెలిపారు. ఈ వారోత్సవాలలో సందర్భముగా జిల్లా వ్యాప్తముగా పాటకులు తీసుకువెళ్ళిన పుస్తకములు తిరిగి ఇస్తే వాటికి ఆలస్య రుసుము నుంచి మినహాయింపు ఉంటుందని, కావున పాటకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అలాగే జిల్లా వ్యాప్తముగా ప్రజలు, గ్రంథాలయ పాటకులు 55 వ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని గ్రంథాలయల బలోపేతానికి దోహదపడాలని, అందరూ పాల్గొని ఈ 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలనీ కోరారు.

వానకు ఉరుస్తున్న బాలికల హాస్టల్ -అవస్థలు పడుతున్న విద్యార్థులు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిరిజన బాలికల గురుకుల పాఠశాల హాస్టల్స్ తడుస్తుండటంతో బాలికలు నానా ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగ కాలనీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సుమారు 600 మంది ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు బాలికలు చదువుతున్నారు. ఒకే భవనంలో హాస్టల్ స్కూల్ ఉండడంతో 6, 7, 8 తరగతి చదువుతున్న బాలికల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నిరు. ఉరుస్తున్న రేకుల షెడ్లులో బాలికలు నానా అవస్థలు పడుతున్నారు. కొత్త భవనం ఏర్పాటుచేసినా ప్రారంభం చేయలేదని, కనుక అందులో ప్రవేశాలు లేవని కరాకండిగా అధ్యాపకులు చెప్పడం బాధాకరం అనిపిస్తుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో హాస్టల్స్ ఊరుస్తుండటంతో కొంతమంది బాలికలకు జ్వరము, కండ్ల కలక, అమ్మ తల్లి ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బాలికలు ఇబ్బందులు పడుతున్నా బాలికలను తల్లిదండ్రులకు అప్పజెప్పకుండా సపరేట్ గదిలో ఉంచారు. ప్రధానంగా ఈ స్కూల్లో చదివే బాలికలు యానాది, మాల, ఏరుకుల కులాలకు చెందిన వారు కాబట్టి తల్లిదండ్రులు గట్టిగా అడగలేని పరిస్థితి. బయట విధులు నిర్వహిస్తున్న మహిళా సెక్యూరిటీ సిబ్బంది స్కూల్ లోపల కూడా వెళ్లనీయ కుండా బయటి నుంచే వాళ్ళని పంపించేస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ సహచర అధ్యాపకులు హాస్టల్ ఇన్చార్జులు స్పందించి బాలికల సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.. ఆదివారం పిల్లలను చూద్దామని స్కూల్ కి వెళ్తే కళ్ళల్లో నీరు వచ్చే విధంగా హాస్టల్ భవనాలు షెడ్యూల్లో పిల్లలను ఉంచడం ఎంతవరకు సమంజసమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందాలి:ఎంపిపి మోహిత్ రెడ్డి

సీఎం జగన్ పాలనపై గడప గడపన ప్రజల ప్రశంసల జల్లు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్గా చంద్రగిరి నియోజకవర్గం నిలుస్తోందని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయి నగర్ పంచాయతీలో గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయి నగర్ పంచాయతీ పరిధిలోని సత్యసాయి నగర్, సాయి నగర్, ఎన్టీఆర్ కాలనీ, జయనగర్ కాలనీలలో పర్యటించారు. సర్పంచ్ డి.వి.రమణ ఆధ్వర్యంలో ఎంపీపీకి ఘనంగా స్వాగతం లభించింది. ప్రతి గడపలో మహిళలు ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు మోహిత్ రెడ్డికి హారతులు పట్టి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి నమస్కరిస్తూ.. బాగున్నారా.. అంటూ ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సకాలంలో అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. మీకు ఏదేని సమస్యలుంటే తెలపాలని కోరారు. స్పందించిన మహిళలు దరఖాస్తు చేసుకున్నా రేషన్ కార్డులు మంజూరు కావడం లేదని తెలిపారు. అలాగే మరికొందరు ఇంటి పట్టాలు ఇచ్చారు కానీ, స్థలాలు చూపలేదని వెల్లడించారు. స్పందించిన ఎంపీపీ పక్కనే ఉన్న అధికారులను ఆరా తీశారు. రేషన్ కార్డుల మంజూరులో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని వారు వివరించారు. ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి క ృషి చేస్తామని సమాధానం ఇచ్చారు. మరో రెండు వారాల్లో సమస్యను పరిష్కరించి నాకు సమాచారం ఇవ్వాలని సచివాలయం సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ డి.వి.రమణ, ఉప సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లోకనాధ రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు రెడ్డి, హేమలత, చెన్నారెడ్డి, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

నవంబరు 19 నుండి నాగలాపురం శ్రీవేదనారాయణస్వామివారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: నాగలాపురం శ్రీ వేదవల్లీ సమేత శ్రీవేదనారాయణస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు నవంబరు 19, 20వ తేదీల్లో జరుగనున్నాయి.ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు.నవంబరు 19న ఉదయం ఆచార్య రుత్విక్ వరణం, సాయంత్రం సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ జరుగనుంది. నవంబరు 20న ఉదయం స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా స్నపన తిరుమంజనం చేపడతారు. ఆ తరువాత పవిత్ర సమర్పణ, రాత్రి పూర్ణాహుతి నిర్వహిస్తారు.

వైభవోత్సవ మండపంలో శ్రీవారి స్నపన తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి: కార్తీక వనభోజనం సందర్భంగా ఆదివారం తిరుమలలోని వైభవోత్సవ మండపంలో శాస్త్రోక్తంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు.ప్రతి ఏడాది కార్తీక మాసంలో పార్వేటి మండపం వద్ద కార్తీక వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కార్తీక వనభోజనాన్ని టీటీడీ రద్దు చేసింది.అయితే వైభవోత్సవ మండపంలో స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు విశేషంగా అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

రూ.11,210 నగదు, 7మంది అరెస్ట్

విశాలాంధ్ర -దొరవారి సత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని నేలపట్టు,మైలాంగం గ్రామ సమీపంలోని పంట పొలాలు వద్ద శనివారం సాయంత్రం ఎస్సై తిరుమలరావు,వారి సిబ్బంది పేకాట స్థావరాలపై దాడులు చేశారు.ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడు మంది వ్యక్తులను పట్టుకున్నారు. పట్ట బడ్డ వారి వద్ద ఉన్న 11210 నగదును సీజ్ చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసారు. వీరు అంత నేలపట్టు ,మైలంగాం గ్రామానికి చెందిన వారుగా ఎస్సై జై తిరుమలరావు తెలిపారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా పేకాట స్థావరాలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైసిపి పాలనలో మహిళలపై దాడులు అధికం



విశాలాంధ్ర - తిరుపతి: వైకాపా పాలన లోకి వచ్చినప్పటినుండి మహిళలపై హత్యాచారాలు , హత్యలు పెరిగిపోయాయని.టిడిపి తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆరోపించారు.ఆదివారం ప్రెస్ క్లబ్లో మీడియా మధ్య టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తో కలిసి ఉష మాట్లాడుతూ .ఎంపీ గోరంట్ల మాధవ్ వివాదం మహిళలు బాధపడేలా ఉందని విమర్శించారు.సీఎం జగన్ పాలనలో మహిళలపై అత్యాచారాలు , హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు... తెలుగుదేశం పాలనలో అన్న నందమూరి తారకరామారావు మహిళలను గౌరవించే వారని కొనియాడారు.ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా కమిటీ ని ప్రకటించారు. తిరుపతి గూడూరు, సూళ్లూరుపేట ఉపాధ్యక్షురాళ్ళు గా సరోజమ్మ , బాల భారతి , సుగుణమ్మ లతోపాటు తిరుపతి జిల్లా పలు ప్రాంతాలలోని కొందరు టిడిపి మహిళలకు ఈ కార్యవర్గంలో అవకాశం కల్పించారు.

శాసనమండలి చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు నగరానికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్య మోషేన్ రాజు విచ్చేశారు. నెల్లూరు లోని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి నివాసానికి చేరుకున్నారు. చైర్మన్ ని మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ఎమ్మెల్సీ దంపతులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు వెంకటరెడ్డి, మధురెడ్డి, మాజీ ఎంపీటీసీ వాకాటి ప్రభాకర్, బత్తల రాజేష్, రాహుల్, నవీన్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

మహిళకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలంలోని వెంకటేశుపల్లి గ్రామానికి చెందిన వనమ్మ అనే మహిళ గూడూరు నుండి శనివారం సాయంత్రం ఆటోలో గ్రామానికి బయలుదేరింది. ఆటో నుండి దిగుతున్న సమయంలో వనమ్మ అదుపుతప్పి రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడింది. గాయపడిన మహిళను అంబులెన్స్‌లో గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆదివారం నెల్లూరుకు తరలించారు.

గాంధీ నగర్ ఇళ్లలోకి వర్షపునీరు-స్పందించిన అధికారులు



విశాలాంధ్ర - గూడూరు : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలోకి వర్షపునీరు చేరుకుంది. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పురపాలక కమిషనర్ సాయినాథ్, తహసిల్దార్ లీలారాణి గాంధీనగర్ కు చేరుకున్నారు. జెసిబి సాయంతో కల్వర్టును పగులగొట్టి కాలువ ఏర్పాటు చేశారు. వర్షపు నీటిని పంపే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సాయినాథ్ మాట్లాడుతూ వర్షపు నీరు నిలిచి ఉండడంతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టామన్నారు. ఇంకనూ రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపధ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ అవసరమొచ్చినా 24గంటలూ అందుబాటులో ఉంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనమహొత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామంలో లావణ్య లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆదివారం 'దేవాంగ' ల వన భోజన మహొత్సవం అటహాసంగా జరిగింది.వన మహొత్సవానికి హాజరైన కుటుంబ సభ్యులందరికీ వారి వారి ప్రాధాన్యతలను ఎంచుకొని ఆటల పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని తగిన బహుమతులను అందుకున్నారు.ఉదయం 9 గంటలకు అల్పాహారంతో వనమహొత్సవ కార్యక్రమం ప్రారంభమై,పలురకాల ఆటల పోటీలతో సరదాగా వనమహొత్సవానికి హాజరైన కుటుంబసభ్యులందరూ పాల్గొనే తరహాలో పోటీలు నిర్వహించారు.అనంతరం వివాహ పరిచయ నమోదు కార్యక్రమం జరిపి,మధ్యాహ్నం కార్తీక వనమహొత్సవ భోజనాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అధ్యక్షులు గోదెన విశ్వనాథం, కార్యదర్శి కర్నా చంద్రశేఖర్ సంఘం తరపున పాల్గొన్న వారంతా ప్రశంసలు వెలువత్తారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

నగరి అభివృద్ధిపనులపై కలెక్టర్‌ను కలిసిన మంత్రి రోజా

విశాలాంధ్ర- చిత్తూరు : జిల్లా కలెక్టర్ ఎం.హరినారయణన్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ను కలిసి నగరి నియోజకవర్గంలో కొత్తగా చేసిన ప్రతిపాదనలు, పెండింగ్ లో వుండి మంజూరు చేయవలసినవి మరియు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.పలు ప్రాంతాల్లో ఇంటిస్థలాలు ఇతర అభివృద్ధి పనులు గురించి కలెక్టర్ తో చర్చించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రజల నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాల పై వచ్చిన వినతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి:ఆర్డీవో

విశాలాంధ్ర-పలమనేరు: ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ డబుల్స్ క్రీడల్లో చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్ ఆర్డీవో ద్వితీయ స్థానం క్రీడల వల్ల మానసిక ఉల్లాసం దోహదపడతాయని ఆర్డిఓ జి రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి క్రీడలు గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించారు.ఈ రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆయా జిల్లాల రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా చిత్తూరుజిల్లా పలమనేరు డివిజన్ ఆర్డిఓ జి రామకృష్ణారెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం గెలుపొందారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ క్రీడల వల్ల మనసుకు ఉత్సాహం శరీరం ఫిట్ గా మారుస్తుందిఅంతేకాకుండా ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎక్కువగా ఉండే పని ఒత్తిడి నుండి క్రీడల ద్వారా ఉపశమనం కలిగిస్తుందన్నారు.రాష్ట్రస్థాయిలో క్రీడల నిర్వహించిన ఏపీ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు,వెంకటేశ్వర్లు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పనులు చేసి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలన్నారు.అనంతరం రెవెన్యూ అధికారులు సిబ్బంది వారిని అభినందించారు.

నీవా నదిలో అడ్డంకులను తొలగించండి : కమీషనర్

విశాలాంధ్ర- చిత్తూరు : వర్షాలు నేపథ్యంలో నగరంలో ముందస్తు వరద నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ అధికారులను ఆదేశించారు. ఆదివారం కమిషనర్ నీవా నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించి వర్షాల పరిస్థితులను సమీక్షించారు. వీరభద్ర కాలనీ, ధర్మరాజుల గుడి ప్రాంతాల్లో నీవా నదిని పరిశీలించిన కమిషనర్ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులకు మార్గనిర్దేశంచేపట్టారు. ప్రధానంగా నీవా నదిలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక మట్టి, కల్వర్టర్ల వద్ద వ్యర్థాలను జేసీబీలతో తొలగించే పనులను పరిశీలించారు. గృహాల్లోకి నీరు ప్రవేశించకుండా కాలువలను శుభ్రం చేయించాలన్నారు. అనంతరం సంతపేట లిల్లీ వంతెన, ఇందిరానగర్, దోభీఘాట్ వద్ద నీటి ప్రవాహం పరిస్థితులను కమిషనర్ పరిశీలించారు. వర్షాలనేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు చేశారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలపై నేపథ్యంలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం నుంచి అత్యవసర బృందాలు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ కచ్చితంగా చేయాలన్నారు. లీకేజీలను నివారించాలని ఆదేశించారు. వార్డు కార్యదర్శులు సచివాలయాల పరిధిలో అందుబాటులో ఉంటూ వర్షాల పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు.ఎంఈ ధనలక్ష్మీ, డీఈలు రమణ, వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, లోకనాథ్, ఏఈలు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్న సినీ డైరెక్టర్ ఆకుల శివ

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధ టీటీడీకి చెందిన రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామివారిని ఆదివారం సినీ డైరెక్టర్ ఆకుల శివ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనలు అందించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం కార్వేటినగరం ఎంపీపీ దంపతులు లతబాలాజీ సినీ డైరెక్టర్ ఆకుల శివాను కలసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సినీ డైరెక్టర్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన గ్రామం, సంస్థాధీశుల కాలం నాటి చారిత్రక కట్టడాల్లో విద్యాభ్యాలు చేశానని, ఈ చారిత్రక కట్టడాలపై ఓ సినిమా నిర్వహించి రాచరిక కట్టడాలను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించేలా చేస్తానని అన్నారు.ఈ క్రమంలో భాగంగా టీటీడీ అలయ అధికారి సురేష్బాబు ఆకుల శివాను పూల మాలతో సత్కరించారు. అలాగే ఎంపీపీ దంపతులు కూడా వైఎస్సార్సీపీ నాయకులతో కలసి కాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల గోపి, వైఎస్సార్సీపీ నాయకులు ధన్ రాజ్, మురళీ పాల్గొన్నారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పలమనేరు :55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నయనారు మధుబాల ఆదేశాల మేరకుస్థానిక శాఖా గ్రంథాలయం పలమనేరులో నవంబర్ 14నుండి నవంబర్ 20 వరకు వారం రోజుల ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు గల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన వక్తృతపు పోటీలు చిత్రలేఖనం క్విజ్ మొదలైన అంశాలపై పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందనితెలిపారు. గ్రంథాలయ వార్షికోత్సవ ముఖ్య ఉద్దేశం గురించి తెలియజేస్తూ గ్రంథాలయాలను విద్యార్థిని విద్యార్థులకు పాఠకులకు దగ్గర కావాలని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఈ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాల చైర్మన్ నయనార్ మధుబాల కోరారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలి

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. కల్లూరు కు చెందిన టిడిపి నాయకులు ఆదివారం రొంపిచర్లలో చల్లా రామచంద్రారెడ్డిని స్వగృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి మాట్లాడుతూ బూత్ కమిటీలను అందరితో చర్చించి ఏర్పాటు చేస్తున్నామని అందరూ సహకరించాలని అన్నారు పార్టీ విషయాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీల ఏర్పాటుకు మీ అందరి సహకారం ఎంతో అవసరం అన్నారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఖాదరవల్లి,నూర్ భాషా,అష్రాఫ్, కరీముల్లా,సర్దార్, క ృష్ణమచారి,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రబీ సీజన్ వెళ్ళిపోతుంది...!!

విత్తనాల కోసం రైతన్నల ఎదురుచూపులు



విశాలాంధ్ర-వెదురుకుప్పం:రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం అంటున్న మాటలు ప్రకటనలకే పరిమితం అని క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ సారి రబీ సీజన్ ప్రారంభం అయ్యి నెల గడిచిపోయినా రైతులు పంటలు చెయ్యడానికి పొలాల వైపు చూడడం లేదని చెప్పొచ్చు.ఎందుకంటే వెదురుకుప్పం మండలంలో సుమారు 270 హెక్టార్లలో వేరుశెనగ,సుమారు 560 హెక్టార్లలో వరి,పంటల సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 10శాతం కూడా పైరు పెట్టని పరిస్థితి. ప్రధానంగా వేరుశెనగ విత్తనాలు ఇప్పటికే సరఫరా చేసి ఉంటే బాగుండేదని రైతులు ఎదురుచూస్తున్నారు.కాగా ప్రభుత్వం నుంచి రాయితీ విత్తనాలు సరఫరా చేస్తారా లేదా అని స్పష్టత కూడా సంబంధిత అధికారులు ఇవ్వకపోవడం దురదృష్టకరం అని వాపోతున్నారు. రబీ సీజన్ లో అక్టోబర్ 15 వ తేదీ నుంచి నవంబర్ 15 వరకు పంటల సాగుకు అనుకూలమైన సమయంగా వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. అయితే ఈసారి గత ఏడాది సాగు విస్తీర్ణం కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం సగానికి పడిపోయే అవకాశం లేకపోలేదని అంటున్నారు.సంబంధిత అధికార యంత్రాంగం ఇకనయినా రైతులకు రాయితీ వరి,వేరుశెనగ విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర- చిత్తూరు : భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపితే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రధానంగా ఏ కార్యక్రమం నిర్వహించిన ఆ కార్యక్రమంలో ఎక్కువ అర్జీలు భూ సమస్యలకు సంబంధించి రావడం జరుగుతోందని భావించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని వంద సంవత్సరాలు క్రితం జరిపిన సర్వే కార్యక్రమం లో ఇబ్బందులు వస్తున్నాయని భావించి రీ సర్వే నిర్వహించి ఎటువంటి సమస్యలు లేకుండా చేయాలని భావించడం జరిగింది. ఇందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ మరియు మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ కమిటీని కూడా నియమించడం జరిగింది. ఈ ప్రకారం రీ సర్వే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టారు. డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించి గ్రామాలకు సంబంధించిన భూముల చిత్రపటాలను ఓ ఆర్ ఐ షీట్లు రూపంలో తెప్పించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అందుకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా తగిన సిబ్బందిని నియమించి తిరిగి రైతులు తెలుసుకోవడానికి 100 రోజులు గడువు ఇచ్చి ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. చిత్తూరు జిల్లాలో గల 31 మండలాలలో 822 గ్రామాలలో ఇప్పటివరకు 716 గ్రామాలలో డ్రోన్ సర్వే పనులు పూర్తి చేయడం జరిగింది. మొత్తం 13.2 లక్షల వ్యవసాయ భూములు ఉండగా ఇందులో 10.8 లక్షల వ్యవసాయ భూములకు సంబంధించి రీసర్వేలో మొదటి దశఅయిన డ్రోన్ సర్వే పూర్తి అయింది. ఈ సర్వే కి సంబంధించి చిత్తూరు జిల్లాలో మొత్తం 822 గ్రామాలకు గాను 716 గ్రామాలలో డ్రోన్ సర్వే పూర్తి చేయగా, ఇప్పటివరకు 204 గ్రామాలకు సంబంధించి ఓ ఆర్ ఐ సీట్లు రావడం జరిగింది. ఇందులో 149 మూడు గ్రామాలకు సంబంధించి రి సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. దీనికి సంబంధించి 126 గ్రామాలలో 13 నోటిఫికేషన్ విడుదల చేశారు. 124 గ్రామాలలో ఫారం 4 విడుదల చేశారు.104 గ్రామాలకు సంబంధించి పూర్తిస్థాయిలో క్లరికల్ స్థాయి వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగింది. ఏ జిల్లాలోనూ లేని విధంగా చిత్తూరు జిల్లాలో అత్యధిక గ్రామాలలో డ్రోన్ సర్వేనింగ్ నిర్వహించడం, 13 నోటిఫికేషన్ విడుదల చేసిన దాదాపు అన్ని గ్రామాలలో ఫా రం 4 విడుదల చేయడం ఒక ప్రత్యేకత. 124 గ్రామాలకు సంబంధించిన రికార్డులను ప్రింటింగ్ కోసం పంపడం జరుగుతుంది.

గుంతల రోడ్లతో ప్రయాణం నరకం

-వేసిన నెలకే గుంతలు పడ్డ రోడ్డు -నాసిరకం రోడ్ల నిర్మాణంతో ప్రజాధనం దుర్వినియోగం

విశాలాంధ్ర - గంగవరం: మండల పరిధిలో నాసిరకం రోడ్లతో కాంట్రాక్టర్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మానవహక్కుల సంస్థ అధ్యక్షుడు మినిరత్నం ఆరోపించారు. మండలం తాళ్లపల్లి గ్రామం వద్ద నెల క్రితం చేపట్టిన రోడ్డు నిర్మాణమే నిదర్శనం అని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, సహాయ కార్యదర్శి వేలాయుధం ఆరోపించారు. వివరాల మేరకు తాళ్లపల్లి గ్రామానికి తూర్పు వైపు, పడమటి వైపు నెలక్రితం వేసిన తార్ రోడ్డు కంకర తేలి గుంతలు పడటంతో ఆ రోడ్డు వైపున వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులుతో పాటు వాహనదారులు, పాదచారులు ప్రాణాలు అరచేతులు పెట్టుకొని వెళ్లాల్సి వచ్చింది. ఆ రోడ్డు స్థితిని గమనించిన స్థానికులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుభములేని వ్యక్తికి రోడ్డు నిర్మాణం పనులు చెప్పడంతో నాసిరకంగా చేయడం వలన సుమారు రెండు నెలలు పూర్తి కాకముందే మరలా కంకర తేలి రోడ్డు జలమయమైందని ఆరోపించారు. గతంలో గుంతలు రోడ్డు నందు అనేకమంది ప్రమాదాలకు గురయ్యారని గుర్తు చేశారు. రోడ్డు నిర్మాణము చేపట్టినప్పుడు నాణ్యతను పరిశీలించాల్సిన అధికారులు అటువైపు వెళ్లకపోవడంతో కాంట్రాక్టర్ లే ఇష్టానుసారంగా పనులు చేయడం వలన నాణ్యత లోపించి రోడ్డు పాడైపోయిందని విమర్శించారు. కాంట్రాక్టర్లు స్వలాభాల కోసం చేసే పనుల వలన విపరీతంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తాళ్లపల్లి గ్రామం వద్ద ఇంతకు మునుపు రోడ్డు సక్రమంగా లేనందున ఆర్టిసి బస్సులు, ఆటోలు కొద్ది రోజులు పాటు నిలిచిపోయి ప్రజల ప్రయాణానికి విగాతం కలిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అటువంటి నిర్మాణాలను అనుభవం లేని వారికి ఇవ్వకుండా ఏ గ్రేడ్ కాంట్రాక్టర్లకు అప్పజెప్పి, నాణ్యత నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

ఛలో అమరావతి కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

నీటి బిల్లులు బకాయిల కోసం ప్రభుత్వాన్ని కలవడానికి వెళుతున్న బాధితులు

విశాలాంధ్ర - వి.కోట : పంచాయతీలకు కరువు సమయంలోనే కాదు కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి డీజిల్ కు డబ్బులు లేక పోతే ఇంట్లో ఉన్న నగలు తాకట్టు పెట్టాం, ఇంకొంత అమ్ముకున్నాం, అప్పులు చేశాం చివరికి వడ్డీ కట్టలేక నగలు వదిలేసుకున్నాం, ట్రాక్టర్లు ఫైనాన్సియర్లు తీసుకెళ్లి పోయారు. ఇంత కష్టపడి కూడా తాగు నీరు అందించి అప్పులపాలై వడ్డీలు కట్టలేక వీధిన పడ్డారని ఆవేదన చెందుతున్న బాధితులు తమ బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కుప్పం, పలమనేరు నియోజకవర్గాలలోని సుమారు యాభై మంది బాధితులు ఆదివారం సాయంత్రం అమరావతి కి బయలు దేరుతుండగా వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. కొన్ని రోజుల మునుపు ఈ విషయమై పత్రికల్లో రావడంతోఇంటెలిజెన్స్ అధికారులు పోలీసులను అప్రమత్తం చేశారు. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చే లా వెళ్లి అక్కడ ఆందోళనా కార్యక్రమాలు చేపడుతారని ఆదివారం ఉదయం కొన్ని రోజుల ముందు సమావేశమైన వారి ఇళ్లవద్దకు పంపించి కొంత మందిని స్టేషన్ కు రప్పించుకొన్నట్లు తెలుస్తోంది. అనంతరం సాయంత్రం కుప్పం, పలమనేరు నియోజకవర్గాలకు చెందిన8 మండలాల నీటి సరఫరా బకాయిల బాధితులు అమరావతి కి బయలు దేరేందుకు సిద్ధం కాగా విషయం తెలుసుకున్న పోలీసులు వారిని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. పలమనేరు నియోజకవర్గం పరిధిలోని బాధితులకు 10 కోట్ల 48 లక్షలు బకాయిలు రావాల్సి ఉండగా కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నీటి సరఫరా చేసిన బాధితులకు 17 కోట్ల రూపాయల బకాయిలు రావాల్సి ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే తో చర్చలు జరిపిన బాధితులతో సోమవారం సాయంత్రం అమరావతి కి వెళ్లేందుకు తనే అనుమతి తీసివ్వనున్నట్లు తెలపడంతో చేసేదిలేక బాధితులు వేచి ఉండాల్సి వచ్చింది. ఏది ఏమైనా ఆదివారం సాయంత్రం వి. కోట పలమనేరు జాతీయ రహదారిపై కాస్సేపు ఉత్కంఠ నెలకొంది.

గొడుగుచింతలో దేవరఎద్దుకు కర్మక్రియలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని గొడుగుచింత గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దేవరఎద్దుకు యాదవులు ఆదివారం కర్మక్రియలు నిర్వహించారు.జిల్లా లోని పలుప్రాంతాల నుంచి కులాలకు మతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చారు.మేళతాళాలతో వేద మంత్రాల నడుమ కార్యక్రమం చేశారు. కర్మక్రియలలో భాగంగా మరో దేవర ఎద్దు పాలాభిషేకం లో పాల్గొనడం విశేషం.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాక్షాత్తు లక్ష్మీ నరసింహస్వామి రూపం గా భావించి కొలిచే భక్తులు ఆలయానికి కానుకలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : పట్టణంలోని ఏ ఎం పుత్తూరు సమీపంలో ఒక గుర్తుతెలియని వ్యక్తిని(వయస్సు 35-40) గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు నలుపు రంగు టీ షర్ట్ , ఆకుపచ్చ షార్టు ధరించి ఉన్నట్లు టూ టౌన్ ఎస్ ఐ మహేష్ బాబు తెలిపారు . మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు సెకను. 304, సెక్షన్స్ కింద కేసు నమోదు చేశామని , మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో ఉంచామని తెలిపారు . ఇతని వివరాలు ఎవరికైనా తెలిస్తే టూటౌన్ సిఐ 9440900008, ఎస్ ఐ 9154141887 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

జగనన్న కాలనీలపై పవన్ తప్పుడు ప్రచారం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: నారాయణ వనం మండల కేంద్రంలోని వినాయక గుడి ఆదివారం సాయంత్రం సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు తిరగబడటంతో ఏం చేయాలో పవన్‌కు తెలియడం లేదు లబ్ధిదారులే జనసేన నేతలకు బుద్ధి చెబుతున్నారు పవన్ రాజకీయాల్లో గెస్ట్ ఆర్టిస్ట్ సీఎం జగన్ ప్రభుత్వంపై పవన్ కు కడుపు మంట 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుంది ఏ రాష్ట్రంలోనూ జరగని ఇళ్ల నిర్మాణం ఏపీలో జరుగుతోంది ఏపీలో గ ృహ యజ్ఞం జరుగుతోందిపేదలకు ఇళ్లు ఇస్తుంటే ప్రతిపక్షాలు కడుపు మంటతోరగిలిపోతున్నాయి జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులు పవన్ కల్యాణ్‌కు కనిపించడం లేదా దుర్మార్గంగా ప్రభుత్వం మీద నిందలు వేస్తున్నారు. పవన్ 2014 మేనిఫెస్టోలో 3 సెంట్ల స్థలం ఇస్తామన్నారు. ఎందుకు ఇవ్వలేదు చంద్రబాబు చొక్కా ఆనాడు ఎందుకు పట్టుకోలేదు పవన్ లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల స్థలం ఇచ్చాం లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల నిర్మాణం చేస్తు న్నాం మమ్మల్ని నువ్వా ప్రశ్నించేది పవన్.పిల్ల సైకోలను పోగేసి మీటింగ్ పెట్టి గోల చేస్తావా పిల్ల సైకోలు పవన్‌ను ప్రశ్నించాలి దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా 21 లక్షల ఇళ్లు కట్టిస్తున్నారా కేంద్ర ప్రభుత్వమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని మెచ్చుకుంటుంది పాదయాత్రలో పేదల కష్టాలు చూసిన జగనన్న అక్కచెల్లెమ్మల కల నెరవేరుస్తున్నాడు రా పవన్ కల్యాణ్ దమ్ముంటే రానిన్ను నిలదీస్తున్నారా మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారానీవు రా.నిజాలు తెలుస్తాయి.పవన్ కల్యాణ్ ఏంటీ నీవు కూల్చేది ఒక్క అడుగుతో మొదలై లక్షలాది అడుగులతో కోట్లాది హృదయాల్లో నిలిచిపోయారు జగన్.నీవు కాదు కదా.నీ దత్తతండ్రి వచ్చినా ఇంచె కూడా.జగన్ ప్రభుత్వాన్ని కదిలించలేరు.ఏపీలో సంక్షేమ పాలనచూసి.పవన్ కల్యాణ్ పట్టుకోలేక పోతున్నాడు.పవన కల్యాణ్ చంద్రబాబు రాక్షస క్రీడ ఆడుతున్నారు శాంతిభద్రతలకు భంగం వారే కలిగిస్తారు.వారే ప్రభుత్వం మీద నిందలు వేస్తారు. రాబోయే రోజుల్లో జులై వారికి బుద్ధి చెప్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు సింగల్ విండో చైర్మన్ ఊరప్ప ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలను తొలగించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు అంటున్నారు. శనివారం డీఎం పురం వాసులు మాట్లాడుతూ సురేంద్రనగరం క్రాస్ నుంచి చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారి అమ్మపల్లి క్రాస్ వరకు ఉన్న బీటీ రోడ్డు ప్రమాదకరమైన మలుపులతో ఉంటోంది. దీనికి తోడు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉండటం వల్ల మలుపుల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో జరిగిన అనే ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన సంఘటనలు. ఉన్నాయని, దీంతో పలువురు వాహన చోదకులు వికలాంగులు మారారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరారు.

ఆగిన కారును ఢీకొన్న బొలెరో

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆగిన కారును అదుపుతప్పి బొలేరో వాహనం ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని పద్మసరస్సు సమీపంలోనే కుప్పాని గుంట వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. చిత్తూరు వైపు నుంచి పుత్తూరుకు వెళ్లుతున్న కారులోనే ప్రయాణికులు మూత్ర విసర్జన కోసం రోడ్డు పక్కన నిలిపి అందులో ఉన్న వారు కిందకు దిగేశారు. అయితే పుత్తూరు నుంచి కార్వేటినగరం వస్తున్న బొలెరో వాహనం యొక్క ముందర టయరు పంచర్ కావడంతో అదుపుతప్పి ఎదురుగా ఆగి ఉన్న కారును ఢీకొనడంతో కారు, బొలేరో వాహనాలు రెండు ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అయితే కారులో ఎవ్వరూ ప్రయాణికులు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజలందరికీ జగనన్న ఇళ్ళు ఇవ్వాలి

విశాలాంధ్ర-పలమనేరు :జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టిట్కో ఇళ్ల సోషల్ ఆడిటింగ్ కార్యక్రమం ను పలమనేరు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు కలసి పలమనేరు పరిధిలో కురప్పల్లి కాలనీలో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు చిత్తూరు జిల్లా కార్యదర్శి రూరల్ మండల ఇంచార్జి నాగరాజు మోతుకూరు మాట్లాడుతూ పేదలందరికి ఇల్లు అన్నారు వారికి సరైన మౌలిక వసతులు లేకుండా అడవి ప్రాంతంలో ఇండ్లు ఇవ్వడం బాధాకరం 28 లక్షలు ఇళ్ళు కట్టిస్తామని చెప్పి 21 లక్షలకే పరిమితం చేశారు. మిగిలిన 7 లక్షల ఇళ్ళు ఏమైట్లుఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పసుపులేటి దిలీప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 1260 కోట్లు ఏమైనట్లు అని ప్రశ్నించారు. అలాగే రారున్న రోజుల్లో మా పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తామని ప్రజలకు మంచి పరిపాలన అందిస్తామని తెలియచేశా రు.ఈ కార్యక్రంలో నియోజకవర్గ నాయకులు రమేష్, రాజు, మోహన్,నందకుమార్, శ్రీనివాసులు, దేవ రాజులు, సుధాకర్,బాబు,ప్రకాష్, జైసింహ, భువన్ పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎల్సీ భరత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రంలో ని వైయస్ ఆర్ సర్కిల్ వద్ద ఆదివారం కుప్పం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ జన్మదిన వేడుకలను మండల వైసీపీ అధ్యక్షులు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందరర్భంగా ఎంఎల్సీ భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నితిన్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి సర్పంచులు రాజగోపాల్ సికిందర్ ఆనందప్ప ఎంపీటీసీ తజమ్ముల్ ఉప సర్పంచ్ ఏజాజ్ అబ్దుల్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గురువులకు పూర్వవిద్యార్థులచే సత్కారం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1993-94వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నాటి గురువులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా గురువులైన గోవిందస్వామి నాయుడు,చంద్రమ్మ,నాగశేనం, మాధవరెడ్డి,మురహరి, ఘటికాచలం, హమీద్ బాషా, ఉమాశంకర్,సంపత్ లను శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి గురువులు నేర్పిన క్రమశిక్షణతో చదివిన వల్ల చాలామంది ఉపాధ్యాయులు గాను, కొందరు పోలీస్ శాఖలో, ఇన్కమ్ టాకీస్, ఆరోగ్య శాఖలో ఎక్కువమంది ఉద్యోగాలుగా పనిచేయడం మా అద ృష్టమన్నారు.అదే విధంగా తమ వంతు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, నాటి గురువులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనరు మధుబాల డిప్యూటీ సీఎం నారాయణస్వామికి తన ఆ గృహం పుత్రులు గ్రంథాలయ వారోత్సవాలు ఆహ్వాన పత్రికను ఆదివారం అందజేసి ఆహ్వానించారు. ఈ సందరర్భంగా డిప్యూటీ సీఎం గ్రంథాలయ మునుగడ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి పంచాయతీలోనూ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి చదువులకు సౌకర్యంగా ఉంటుందని, చదువుకొన్నే వాళ్లకి చదివే వారి అభివ ృద్ధికి తోడ్పడుతుందన్నారు. గ్రంథాలయాలే చదువులకు పట్టుకొమ్మలని తెలిపారు. గ్రంథాలయాలు వాటి మనుగడకు క ృషి చేసస్తున్న గ్రంథాలయ చైర్మన్ మధుబాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శంకర్ బాబు, మునీంద్ర, సాయి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

పెద్దఎత్తున జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జరపాలి: ఆర్‌కె. రోజా

పోస్టర్ విడుదల చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసుల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆం.ప్ర రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి వారిచే జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు పెద్ద ఎత్తున జరపబోతున్నట్లు, అలాగే క్రీడా శాఖ తరఫున వివిధ క్రీడల పోటీలు జోనల్ రాష్ట్ర స్థాయిలో జరప బోతున్నామని అలాగే పోటీలో విజేతలకు బహుమతులు గౌరవ ముఖ్యమంత్రి జన్మదినాన విజేతలకు అందచేయబోతున్నట్లు తెలుపుతూ జగనన్న మన రాష్ట్ర యూత్ ఐకాన్ అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసుల క్రీడా శాఖా మంత్రి ఆర్ కే రోజా అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక బ్లిస్ హొటల్ నందు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలకు సంబంధించిన పోస్టర్లను మంత్రి విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్ స్థాయి పోటీలు తిరుపతి, గుంటూరు, రాజమండ్రి మరియు విశాఖపట్నం కేంద్రంగా మరియు రాష్ట్ర స్థాయి పోటీలు విజయవాడ నందు తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు డిసెంబర్ 19 20 తేదీలలో నిర్వహించ బడతాయని అన్నారు.తిరుపతి జోన్ కి సంబదించి నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వై.ఎస్.ఆర్ కడప, సత్యసాయి, అనంతపురము, నంద్యాల, కర్నూలు జిల్లాల కళాకారులకు మహతి కళాక్షేత్రం నందు నవంబర్19, 20, 21 తేదీలలో ఉదయం 10 గంటల నుండి పోటీలు నిర్వహించ బడునని తెలిపారు. గుంటూరు జోన్ లోని ప్రకాశం పల్నాడు, బాపట్ల, గుంటూరు, యన్.టి.ఆర్ కృష్ణా జిల్లాల కళాకారులకు నవంబర్ 24, 25, 26 తేదీలలో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాజమండ్రి జోన్ లోని ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కళాకారులకు నవంబర్ 29,30 డిసెంబర్ 1 తేదీలలో శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విశాఖపట్నం జోన్ లోని అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కళాకారులకు డిసెంబర్ 7,8,9 తేదీలలో ఉడా చిల్డ్రన్స్ థియేటర్లో జరుగుతాయని అన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 19,20 తేదీలలో తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడ నందు నిర్వహింపబడునని తెలిపారు.సాంప్రదాయ నృత్యాలలో కూచిపూడి నృత్యం, ఆంధ్ర నాట్యం, భరతనాట్యం, గొత్రం (సింగింగ్) జానపద కళారూపాలు డప్పులు, గరగలు, తప్పటగుళ్ళు చెక్క భజన పులి వేషాలు, బుట్ట బొమ్మలు, కాళికా వేషాలు, ఉరుములు మరియు గిరిజన కళారూపాలైన థింసా, కొమ్ముకోయ, సవర, లంబాడీ తదితర కళారంగాల్లో జోనల్ స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించబడునని ప్రతి విభాగంలో జోనల్ స్థాయి విజేతలకు గ్రూపు కు రూ 25,000/- సోలోకి రూ. 10,000/- మరియు రాష్ట్ర స్థాయి విజేతలకు గ్రూపుకి లక్ష రూపాయలు, సోలోకి యాభై వేలు గౌ ముఖ్యమంత్రి జన్మదినాన అందచేయ నున్నట్లు తెలిపారు. ఆసక్తి గల కళాకారులు పాల్గొనాలంటే వెబ్సైటు నందు నమోదు చేసుకోవాలని, ఈ -మెయిల్ నందు నవంబర్ 15వ తేదీలోపు నమోదు చేసుకోవాలని కోరారు.సాంస్కృతిక క్రీడా శాఖా మంత్రిగా వివిధ క్రీడాకారులకు పోటీలు నిర్వహించి జగనన్న పుట్టిన రోజున బహుమతులు అందచేసేవిధంగా పోటీలు నిర్వహించేందుకు యాభై లక్షలు కేటాయించి క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జిల్లా జోనల్ రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తామని గెలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో మంచి బహుమతులు అందచేస్తామని అలాగే జగనన్న పుట్టిన రోజు వేడుకలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈడి మరియు రీజినల్ డైరెక్టర్ పర్యాటక శాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి సెట్విన్ సీఈవో మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర -తిరుపతి :చిత్తూరు, నెల్లూరు, ఒంగోలు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా చంద్రశేఖర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి.తిరుపతి జిల్లా ఉపాధ్యాయ, అధ్యాపక, పట్టభద్రుల సంఘాల సమావేశంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి పిలుపు. తిరుపతి కరకంబాడి రోడ్డులోని కొండ కళ్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టీచర్స్ ఫెడరేషన్ ఆదర్వంలో నిర్వహించిన తిరుపతి జిల్లా ఉపాధ్యాయ, అధ్యాపక, పట్టభద్రుల సంఘాల సమావేశంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు, సేవాతత్పరుడు అయిన చంద్రశేఖర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీగా శ్యాంప్రసాద్ రెడ్డి ని కూడా గెలిపించాలని కోరారు.సమస్యలు పరిష్కరించ గలిగిన ఓర్పు, నేర్పరితనం కలిగిన వారిని ఆలాగే ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండేవారిని గెలిపించుకొంటే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆ లక్షణాలాన్ని చంద్రశేఖర్ రెడ్డి పుణికి పుచ్చుకొన్న వ్యక్తి కాబట్టే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయనను ఎమ్మెల్సి అభ్యర్థిగా ఎన్నుకొన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి. కల్పలతా రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, వైస్సార్.టి.ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు మద్దిల ముని శారద తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాలువ పనులు

: వీధులు ముంపుకు గురి కాకుండా చర్యలు

విశాలాంధ్ర - తిరుపతి: ఏర్పేడు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఏర్పేడు గ్రామంలోని వీధులు ముంపుకు గురి కాకుండా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య చర్యలు చేపట్టారు గత ఏడాది వర్షాలకు గ్రామపంచాయతీలోని కొన్ని వీధుల్లో వర్షపు నీరు చేరడంతో గ్రామస్తులు పలువురు అవస్థలు పడ్డారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామంలో వీధుల్లో వర్షపు నీరు నిల్వ చేరకుండా ఏర్పేడు చెరువు నీరును గ్రామ వెలుపలకు పంపించేందుకు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య హిటాచితో పనులు చేయిస్తున్నారు. ఏర్పేడు చెరువు నిండితే రెండు కాలువల గుండా మేర్ల పాక చెరువు మరియు సోమన్నగుంట చెరువుకు నీరు వెళ్తాయి. అయితే గత ఏడాది కాలువలు పూడుక వల్ల ఏర్పేడు పల్లి వీధిలోకి సైతం వర్షపు నీరు చేరి వ్యాసనగర్ సైతం మునిగింది. దీంతో ప్రస్తుతం శివయ్య హిటాచి ద్వారా ఏర్పేడు కలుజువద్ద నుంచి యూనియన్ బ్యాంక్ పక్కనుంచి గాండ్ల వీధి దిగువ వరకు వర్షపు నీరు మరియు చెరువు కలుజు నీరు వేగంగా వెలుపలకు వెళ్లేందుకు హిటాచి ద్వారా పనులు చేయిస్తున్నారు. భారీ వర్షాలు కురిసిన నీటి ప్రవాహాల వల్ల గ్రామంలో నివాస ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా పనులు ముమ్మరంగా చేయిస్తున్నారు దీంతో గ్రామస్తులు శివయ్యకు కృతజ్ఞతలు తెలిపారు

బలపడుతున్న అల్పపీడనం - స్తంభించిన జనజీవనం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : నైరుతి బంగాళాఖాతంలో ఈశాన్యం శ్రీలంక వద్ద కొనసాగుతున్న అల్పపీడనం శుక్రవారం తీవ్రంగా బలపడింది తీవ్ర అల్పపీడన ప్రభావంతో మండలంలో ఎడతెరిపి లేకుండా కుంభ వర్షం కురుస్తున్నది. దీంతో జనజీవనం స్తంభించింది మండల ప్రజలు గృహాలకే పరిమితమయ్యారు, భారీగా కురుస్తున్న వర్షానికి ఎగువ కొండ ప్రాంతం ఉండడంతో కొండకోన నుండి వర్షపు జలాల తో వాగులు, వంకలు, పిల్ల కాలవలు పొంగిపొర్లుతున్నాయి, చెరువులకు భారీగా నీరు చేరుతున్నాయి, ముందస్తుగా వాణిజ్య పంటలకు సిద్ధపడిన రైతులు ఈ వర్షానికి కాస్త ఇబ్బంది పడుతున్నారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో వర్షపు నీరుతో పారిశుద్ధ్యంలో పించింది. మండలంలో కురిసిన వర్షపాతం 51.6 మీ.మీ నమోదయింది.

రేషన్ డీలర్ల మండల స్థాయి కమిటీ ఏకగ్రీవం

కార్యదర్శిగా చక్రవర్తి రెడ్డి

విశాలాంధ్ర -చంద్రగిరి: రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరికి చెందిన పి.చక్రవర్తి రెడ్డిని ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా రేషన్ డీలర్స్ కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మండాడి వెంకట్రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది.తిరుపతి పట్టణం అనంత రెసిడెన్సీ లో జరిగిన తిరుపతి జిల్లా రేషన్ డీలర్స్ కమిటీ సమావేశంలో రాష్ట్ర రేషన్ డీలర్స్ రాష్ట్ర అధ్యక్షులు మండాడి వెంకటరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటా అంజనేయులు రాష్ట్ర కోశాధికారి సుదర్శన్ రమేష్,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ ఆదేశాలతో నూతన తిరుపతి జిల్లా రేషన్ డీలర్స్ కమిటీ లోకి చంద్రగిరి మండల నుంచి పి.చక్రవర్తి రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, కె.నారాయణ స్వామి నాయుడు,కె.గిరీష్ కుమార్, డి.కుమార్ నాయుడును తిరుపతి జిల్లా కార్యవర్గంలోకి నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి రేషన్ డీలర్స్ మునిరెడ్డి, అనిల్ కుమార్, భాస్కర్,భాస్కరెడ్డి, తులసిరెడ్డి, సుజాత, సురేంద్ర, కవిత, మునిరత్నం రెడ్డి, శేఖర్,పురుషోత్తం రెడ్డి, చిన్నరాపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంత మండలాల్లో ఆర్డీఓ పర్యటన

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

విశాలాంధ్ర - గూడూరు : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు ఆర్డుఓ కిరణ్ కుమార్ సూచించారు. ఆదివారం ఆయన గూడూరు డివిజన్ లోని తీర ప్రాంతాలలో పర్యటించి రెవెన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తొలుత వాకాడు స్వర్ణముఖి బ్యారేజీని పరిశీలించారు. లోతట్టు ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి అవసరం ఉన్నా స్థానిక అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించి పై స్థాయి అధికారులకు అందించాలని ఆదేశించారు. వాకాడు స్వర్ణముఖి బ్యారేజీ వద్ద వరద నీటి పరిస్థితిని స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం తూపిలిపాలెం వెళ్లి అక్కడ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించేలా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీని పరిశీలించిన జనసేన ఇంచార్జ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఊరందూరు - ముచ్చువోలు మధ్య మార్గంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శంకుస్థాపన చేసిన జగనన్న కాలనీలను శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పరిశీలించి, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ఇళ్లు 10 శాతం కూడా నిర్మాణాలు జరగలేదని, పేదలను ప్రభుత్వం మోసం చేస్తోందని, జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు అని విమర్శించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా జగన్ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న మోసాన్ని జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్ళు అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు ఊరందూరు - ముచ్చువోలు మధ్య మార్గంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శంకుస్థాపన చేసిన జగనన్న కలనీను పరిశీలించారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలోని జగనన్న నవరత్నాల గుడి ఉన్న ప్రాంతంలోని వైఎస్సార్ జగనన్న కాలనీను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు గోపి, 4 మండలాల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని దిగువ చావాలి వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో జీలపాటూరు పంచాయతీ దొడ్లవారిమిట్టకు గ్రామం చెందిన తిరుపతి యోగేంద్ర (23), వంశీలు నాయుడుపేట నుంచి మోటార్ సైకిల్ పై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో యోగేంద్ర అక్కడిక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వంశీని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఏరియా ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు నామ మాత్రమే

గర్భిణిలను తిరుపతికి రెఫర్ చేస్తున్న వైద్యులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో వైద్యం నామమాత్రంగానే జరుగుతోంది. ఏ జబ్బు వచ్చినా ప్రథమ చికిత్స చేసి తిరుపతి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. అత్యవసరంగా గర్భిణి స్త్రీలు కాన్పు సమయంలో తిరుపతికి వెళ్లడానికి రాజ్యసభ సభ్యులు ఇచ్చిన అంబులెన్స్ వాడకంలో లేక మూలన పడి ఉంది. ఆసుపత్రి అధికారులు అంబులెన్స్ విషయం పట్టించుకోవడం లేదు. వైద్యులు విధులకు ఎప్పుడు హాజరవుతారో ఎప్పుడు వెళతారో అక్కడ సిబ్బందికి కూడా తెలియదు. రోజు మధ్యాహ్నం వరకే వైద్యులు అందుబాటులో ఉంటారు. ఆ తరువాత అక్కడ పనిచేస్తున్న నర్సులే వైద్యులవుతారు. వారికి రెండు మాత్రలు ఒక సూది వేసి పంపుతారు. అత్యవసరమైతే తిరుపతి రుయా, ఇతర ఆసుపత్రులకు రిఫేర్ చేస్తారు. ఆసుపత్రికి వచ్చే ఎక్కువ మంది రోగులను తిరుపతి రుయాకి అకారణంగా రెఫర్ చేస్తున్నరనే ఆరోపణలు ఉన్నాయి. ఏరియా ఆసుపత్రిలో మంచి డాక్టర్లు ఉన్నప్పటికీ, వారు అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇది సి.హెచ్.సి నా లేక పిహెసి నా స్పష్టత లేకపోవడం విచారకరం.రాత్రివేళలో డాక్టర్లు లేకపోవడంతో స్థానికులు, ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న రోగులు సతమత మవుతున్నారు. అత్యవసరం అయితేనే దాక్టర్ను పిలిపిస్తాం, ఇది కాల్ ఫర్ డాక్టర్ ఆసుపత్రి అంటున్నారు అక్కడి సిబ్బంది. పేరుకే ఏరియా పెద్ద ఆసుపత్రి రోగులకు వైద్య సేవలు నామ మాత్రమే ఉన్నాయి.ఐసియు సౌకర్యం లేక పోవటంతో గర్భిణి లకు మెరుగైన చికిత్స కొరత ఏర్పడుతున్నది. వైద్యులు నిర్లక్ష్యంగా తిరుపతి ప్రసూతి ఆస్పత్రికి గర్భిణి రిఫర్ చేయడంతో 108 అంబులెన్స్ లోనే కాన్పులు కావటం సాధారణమైంది.అక్కడ పర్యవేక్షణ లేకపోవడంతో వైద్య సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. హాస్పిటల్ వున్న అంబులెన్స్ ను అందుబాటులోకి తీసుకొని రావాలని స్థానికులు కోరుతున్నారు. అయితే అక్కడ అధికారులు పట్టించుకోవడం లేదు. అంబులెన్స్ ను మూలపడ వేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, మాజీ రాజ్యసభ సభ్యులు ఇచ్చిన అంబులెన్స్‌ను ఉపయోగలు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు

రోడ్డుపక్కన జోరుగా మొక్కజొన్న విక్రయాలు

విశాలాంధ్ర- చంద్రగిరి: గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలతో చలి ఎక్కువగా ఉంది. దీంతో వాహనాలలో ప్రయాణించేవారు వేడిగా ఏదైనా తినాలని, టీ తాగాలని అనుకుంటారు. అదే వారి పాలిట బంగారు పంటగా మారింది. వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. చంద్రగిరి మండలం పనపాకం రైల్వే స్టేషన్ సమీపం రోడ్డుపైన కాల్చిన మొక్కజొన్న విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పరిసర ప్రాంతాల్లోని యువత మహిళలు మొక్కజొన్నలు తెచ్చి కాల్చి విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారు. ఈ జాతీయ రహదారిలో వెళ్లే పలు వాహనాదారులు మొక్కజొన్న కాల్చేది చూస్తే ఇక అంతే... వాహనం నిలిపి మొక్కజొన్న కొనాల్సిందే. ఇలా వాహనదారులు మొక్కజొన్నను కొనేందుకు తమ వాహనాలను నిలిపిస్తున్నారు. మొక్కజొన్నలను కొనుగోలు చేస్తున్నారు. ఇలా పనపాకం రైల్వేస్టేషన్ సమీపంలో దాదాపు 25 మంది మొక్కజొన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

15ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర -తిరుపతి : అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలో రెండు ప్రాంతాల్లో 15ఎర్రచందనం దుంగలను టాస్క్ పోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ మేదా సుందరరావు ఆదేశాల మేరకు రిజర్వు ఇనస్పెక్టర్ అలీబాషాకు చెందిన రెండు టీమ్ లు ఎస్ఆర్ పాళ్యం సెక్షన్ లోని రోళ్ల మడుగు బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున ఒక టీమ్ కు కుమారపెంట వద్ద కొందరు వ్యక్తులు ఎర్రదుంగలు మోసుకుని వెళుతూ కనపించారు. వీరిని చుట్టుముట్టే లోపు దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో ఏడు ఎర్రచందనం దుంగలు లభించాయి. మరో టీమ్ చిన్నకోన అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా, ఎనిమిది ఎర్రచందనం దుంగలు లభించాయి. వీటిని స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసులు నమోదు చేశారు. పారిపోయిన వారి కోసం కూంబింగ్ తీవ్రం చేశారు. వీటి విలువ సుమారు రూ.30లక్షల వరకు ఉంటుందని ఎస్పీ తెలిపారు.

కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి : ఎమ్మెల్యే కిలివేటి

విశాలాంధ్ర - నాయుడుపేట: అభివృద్ధి కార్యక్రమాల విషయంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య రాజీపడడం లేదు. కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు వెళ్తున్నారు. నాయుడుపేట పట్టణంలోని అగ్రహారపేట నందుగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు " మనబడి నాడు-నేడు " కార్యక్రమం ద్వారా మంజూరు అయిన రూ. 18లక్షలతో నూతనంగా నిర్మించబోవు అదనపు గదులకు సంబంధించి భూమి పూజ ఆదివారం చైర్ పర్సన్ కటకం దీపిక వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృషా?రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి లతో కలిసి నిర్వహించారు. ఈ సందరేగా స్థానికుల ఉద్దేశించాయని సంజీవయ్య మాట్లాడుతూ మనబడి నాడు-నేడు " కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారు. విద్యార్థులకు చదువును ఆస్తిగా ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తూ విద్య రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని అన్నారు.మనబడి నాడు-నేడు " కార్యక్రమం ద్వారా అభివృద్ధి చెందుతున్న పాఠశాలలను చూసి తల్లిదండ్రులు వారి బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సుముఖత చూపుతున్నారని, ప్రతి విద్యార్థికి ఉన్నత చదువులు, నాణ్యమైన ఆహారం, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణంలో విద్య ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున, ధారా రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అవొపా రూబి జూబ్లీ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - తిరుపతి : ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవొపా) రూబి జూబ్లీ ఉత్సవాలు స్థానిక ఆర్.ఎస్. గార్డెన్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షులు ఎం.ఎన్. శశికుమార్ తెలిపారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ తిరుపతి స్వర్గీయ కె.వి. క్రిష?మూర్తి 1981న ప్రారంభ అధ్యక్షునిగా తిరుపతి అవొపా సంస్థను స్థాపించి ఆర్యవైశ్యులకు, సమాజానికి విశిష' సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వారి అడుగు జాడలలో అవొపా తన సంస్థ సేవా కార్యక్రమములు నిర్విఘ్నంగా గత 40 సంవత్సరాలుగా కొనసాగించబడుతున్నందులకు సంతోషిస్తున్నా మన్నారు. ప్రస్తుతం అవొపా సంస్థ క్రింద ఆర్.యస్.గార్డెన్ భవనము నందు ఆర్యవైశ్య బాలుర వసతి గృహం స్థాపించి శ్రీ సకలా మధుసూదనరావు అధ్యక్షతన నిర్విఘ్నంగా సేవలు, ఉత్తమ ప్రతిభ కనబరచిన 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు బంగారు రజత పతకములతో సత్కరించుట, ప్రతి సంవత్సరం ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాల నందు స్వాతంత్ర్య మరియు గణతంత్ర్య దినోత్సవమున వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం, ఎంపిక చేసిన గ్రామములు, పాఠశాలల యందు వైద్య శిబిరములు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయుట, ప్రపంచ శాంతి కోరుతూ ఉక్రెయిన్ - రష్యా యుద్ధాలను విరమింపజేయాలని తిరుపతి రోటరీ సంస్థ చేపట్టిన ర్యాలీ నందు పాల్గొని సంఘీభావం, విధి విపత్తు మూలంగా తిరుపతి నందు వచ్చిన వరదలకు ఇబ్బంది పడిన గృహస్థులకు ఆహార పానీయములు అందించుట, కొత్తవీధి శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం నందు శాకంబరీ అలంకారము తదితర సేవా కార్యక్రమములయందు భాగస్వాములైనందుకు ఆనందించుచున్నామన్నారు. ముఖ్యంగా తిరుపతి రోటరీ సంస్థ సంయుక్తంగా మాచే చేపట్టిన ఆధునిక గ్యాస్ ఆధారిత శ్మశాన వాటికను నిర్మాణ దశ నుండి విశిష్ట సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కరోనా కాలంలో చేసిన సేవలు సమాజ మన్ననలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమములకు మీ అందరి సహాయ సహకారములు అందించినందులకు తిరుపతి అవొపా తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. 40 సంవత్సరాలలో అధ్యక్షులుగా కీ.శే. డాక్టర్ఎం. క్రిష్ణమూర్తి, కీ.శే. ఎం. సత్యం, కీ.శే. జి.పాండురంగయ్య, కీ.శే. వి.కె.సత్యనారాయణ, పి.మల్లిఖార్జున శెట్టి, కీ.శే. బి.ఏ. పాండురంగయ్య, కీ.శే. ఎస్. గంగాధరం శెట్టి, సి. జగదీష్ క్రిష్ణ కీ.శే. కె.గోపాలక్రిష్ణ కె. మునిక్రిష్ణ విశిష్ట సేవలందించినందులకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా దశాబ్దకాలం పైబడి కోశాధికారిగా విశిష్ట సేవలందించిన కీ.శే. కె. శ్రీనివాసులు, జి. నాగరాజుకి ధన్యవాదములు తెలియజేశారు. అవొపా సంస్థకు కీ.శే. డాక్టర్ కె.వి. సుబ్బారావు, వారి సతీమణి డాక్టర్ వసుంధర సహృదయంతో తమ ఆర్.యస్.గార్డెన్ నందలి తన కుమారుడి జ్ఞాపకార్థం నిర్మించిన కె.బి.యస్.యస్. ప్రసాద్ భవనమును వాసవి అవొపా బాలుర వసతి గృహం నిర్వహించుటకు ఉచితంగా ఇచ్చినందులకు వారికి ధన్యవాదములు. కీ.శే. ప్రొఫెసర్ సి.పి. కాశయ్య జ్ఞాపకార్థం తన సతీమణి విమల ప్రభావతి వాసవి అవొపా బాలుర వసతి గృహం అభివృద్ధి పనులకు

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి: 7వ అదనపు జిల్లా జడ్జి

విశాలాంధ్ర - గూడూరు : ఆజాదిక అమృత మహోత్సవంలో భాగంగా ఆదివారం మినీ గురుకులంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మి పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి లక్ష్య సాధనతో ముందుకు వెళితే ఎంత కష్టమైనా అధిరోహించవచ్చన్నారు. పెద్దలను గౌరవించాలన్నారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జైనులబ్దిన్, పార్వతయ్య, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను పరిశీలించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : జగన్నన ఇల్లు అనే కార్యక్రమం లో భాగం గా జనసెన పి.ఏ. సి సభ్యులు డాక్టర్.పసుపులేటి హరి ప్రసాద్, తిరుపతి నగర అధ్యక్షులు రాజ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ గ్రామంలో వైసీపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న టిడ్కో ఇళ్లను ఆదివారం పరిశీలించారు.ఈ సందరేగా డాక్టర్.హరి ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా నత్త నడక సాగుతున్న పేదల కల అయినటు వంటి ఇంటి నిర్మాణ పనులు.చిత్త శుద్ధితో పేదలకు సకాలంలో పూర్తి చేసి ఇవ్వాల్సిన ఇళ్లను గాలికి వదిలేసిన గాలి పార్టీ.జగనన్న ఇళ్ళ నిర్మాణంలో నాసిరకపు మెటీరియల్స్ వాడాడం ,నాణ్యత లోపించడం , సరైన సౌకర్యాలు కల్పించాలని కూడా లేదు ఈ ప్రభుత్వానికి అని తెలియ పరిచారు. భారీ కుంభకోణం అయితే ఈ జగనన్న టిడ్కో హౌమ్స్ లో జరిగిందని స్పష్టంగా కనిపిస్తుందఅని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొని వారు రాష్ట్ర, జిల్లా, నగర పార్టీ లోగల వివిధ విభాగాల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

తుఫాన్‌తో బురద మయంగా మారిన రోడ్లుతోప్రజలకు ఇక్కట్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణ పరిసరాలు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో నీరు చేరుతుంది గతంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు సుమారు 2000 మిల్లీమీటర్లు వర్షం కురిసేది అయితే ప్రస్తుతం తుఫాన్ లపై ఆధారపడి వ్యవసాయం సాగుతుంది బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది ఆదివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో అగమ్య పరిస్థితి చోటు చేసుకుంది దాంతో ప్రజాజీవనం స్తంభించడంతో పాటు రోడ్లు అధ్వానంగా మారాయి రోడ్డు ఎక్కడో దారి ఎక్కడో తెలియని. అయితే మున్సిపల్ పరిధిలో వార్డుల్లో కొన్ని రోడ్లు అడుగుపెట్టడానికి వీలు లేకుండా మారింది ప్రధానంగా ఎస్ డి కె నగర్ , చెంచులక్ష్మి కాలనీ, తదితర ప్రాంతాల్లో వర్షంతో రోడ్లన్నీ జలమయం కావడంతో సాధారన పనులు చేపట్టలేని పరిస్థితి చోటుచేస్తుంది.

సొగసు చూడతరమా..

నారాయణపురం గ్రామం ఎస్సీ కాలనీలో రోడ్ల పరిస్థితి

చినుకు పడితే చిత్తడే శ్రీకాళహస్తి పట్టణ సమీపంలోని నారాయణపురం, విశాలక్ష్మీ కాలనీలో చినుకు పడితే రోడ్లు బురద మయంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో కనీసం సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం మండలంలోని అతిపెద్ద పంచాయతీగా నారాయణపురం పరిధిలో పెంకులపాడు, జింగిల్ పాలెం, ఎస్ టి కాలనీ, విశాల లక్ష్మీ నగర్ ప్రాంతాలు ఈ పంచాయతీలో ఉన్నాయి. అయితే రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉందని ఇకనైనా అధికారులు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తల్లి కన్నీళ్లు తన బిడ్డను రక్షించలేవని, కానీ మనం ఇచ్చే రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని రక్తదాతలు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణములోని యువతరం సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ పార్క్ ప్రక్కన ఉన్న నిరాశ్రయుల వసతి గృహం నందు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా పట్టణ ప్రముఖులు, యువతరం సభ్యులు పాల్గొనారు. ఈ సందర్భంగా యువతరం సభ్యులు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో రక్తం అవసరం వునందున స్వచ్ఛందంగా రక్షదానం చేసే దాతలకు అభినందనలు తెలిపారు. గర్భిణీలు, కరోన తర్వాత చిన్న పిల్లలు, అనేక వ్యాధి గ్రస్తులకు ఎక్కువ మందికి రక్షణ అవసరం వునందున రక్తదానం చేసేందుకు చాలా మంది దాతలు ముందుకొచ్చారని రక్తదాతలను అభినందించారు. ఇపుడున్న పరిస్థితుల్లో రక్తం చాలా అవసరం ఉందని, ఈ కార్యక్రమం విజయవంతం చేరిన యువతరం వాలంటరీలు అభినందనలు తెలిపారు.